MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 8-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# ఎల్బీనగర్ లో 110 కోట్లతో జరుగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎల్బీనగర్ నియోజకవర్గం లో రూ.110 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం రోజు శంకుస్థాపనలు చేశారు. కొత్తపేట సప్తగిరి కాలనీ వద్ద, మనసురాబాద్ సహారా ఏస్టేట్స్ వద్ద, లింగోజిగూడ గౌతమ్ నగర్ వద్ద, వనస్థలిపురం డివిజన్ క్రిస్టియన్ కాలనీ వద్ద, హస్తినాపురం డివిజన్ భీమా నగర్ చౌరస్తా వద్ద మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, బొగ్గారపు దయానంద్, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , సుజాత నాయక్ , టీజేఎస్ పార్టీ రాష్ట్ర

మిగతా 2లో

# దేశం సుభిక్షంగా ఉండాలి :రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** దేశం రామరాజ్యంలా సుభిక్షంగా ఉండాలని, అదే మన లక్ష్యమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని మిథిలా స్టేడియంలో శ్రీరామ మహా పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పట్టాభిషేక క్రతువు పూర్తయిన తర్వాత బయట మీడియాతో మాట్లాడారు. కుటుంబం, రాష్ట్రం, దేశంలో శాంతి వెల్లివిరియాలని, దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాల న్నారు. ఏ ఒక్కరికి హాని చేయకూడదని, వీలైతే తోటి వారికి సహాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.



# ప్రజాసమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి...

**సంగారెడ్డి (క్రైమ్ మిర్రర్):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి



# మొగులయ్య హత్య కేసులో అల్లుడే నిందితుడు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దోమ పోలీస్‌స్టేషన్ పరిదిలోని ఖమ్మంనాచారం గ్రామానికి చెందిన బోయిని మొగులయ్య(60) హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చారు. నిందితుడు మోత్కూర్ గ్రామానికి చెందిన ఎడ్ల మల్లేష్ మేస్త్రీ పని చేస్తూ జీవనం గడిపేవాడు. మల్లేశ్ అతని భార్య దాంపత్య జీవితంలో చిన్న చిన్న గొడవలు పడేవారు. ఒక రోజు ఇద్దరి మధ్య గొడవ జరిగి మల్లేశ్ భార్య తల్లిగారి ఊరైన ఖమ్మనాచారం వెళ్లింది.అప్పుడు మృతుడు మామ మొగులయ్య సర్ది చెప్పి ఆమెను అత్తగారింటికి పంపాడు. మరలా కొన్నాళ్లకు ఇద్దరి మధ్య గొడవ జరగగా మామ మొగులయ్య మల్లేష్ భార్యను ఖమ్మంనాచారం గ్రామానికి తీసుకువెల్లి తిరిగి ఆమెను పంపలేదు. మూడు నెలలుగా మల్లేష్ ఒక్కడే నివాసం ఉంటున్నాడు.



## కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

కోదాడ: కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పోలీస్ స్టేషన్‌కు ఆనుకొని ఉన్న వీధిలో గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకు నిప్పుపెట్టారు. ఆ నిప్పు గాలికి పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్ ఆవరణలో పడడంతో రాలిన చెట్ల ఆకులకు అంటుకొని మంటలు చెలరేగాయి. దీంతో స్టేషన్ ఆవరణలో ఉంచిన పలు కేసుల్లో సీజ్ చేసిన మూడు ఆటోలు, కారు, టాటా ఏస్ వాహనం, స్కార్పియో వాహనానికి మంటలు అంటుకొని దగ్ధమాయ్యయి. స్థానికులు, పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్నిమాపక సిబ్బంది రావడం ఏమాత్రం ఆలస్యమైనా పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌కు నిప్పంటుకొని పెను ప్రమాదం జరిగేదని స్థానికులు పేర్కొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదికే ప్రజావాణి...

(మొదటి పేజీ తరువాయి)

అని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రోజు వచ్చిన 65 ప్రజావాణి అర్జీలలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్, భూసర్వే , గ్రామ పంచాయతి , ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించారు. ఆన్లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి,జడ్పీ సీఈవో జానకి రెడ్డి జిల్లా వైద్య అధికారిని గాయత్రి వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో 110 కోట్లతో జరుగు అభివృద్ది పనులకు శంకుస్థాపన చేసిన ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.

(మొదటి పేజీ తరువాయి)



ఆర్గనైజింగ్ సెక్రెటరీ సత్తురీ పుష్పలీల,మాజీ కార్పోరేటర్ లక్ష్మీ ప్రసన్న లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎల్బీనగర్ లో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ.110 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో మిగిలిపోయిన అన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ మంచినీరు తదితర మౌలిక సదుపాలన్నీ కల్పిస్తామని .. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తుందని వివరించారు. హైదరాబాద్ నగర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది అన్నారు. గోదావరి నీటిని హైదరాబాద్ కు తరలించి నగరవాసులకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ లో అన్ని చోట్ల కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు వేములయ్య గౌడ్, ఈశ్వరమ్మ, లక్ష్మీ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌టీఎల్ నిర్ధారణపై నిపుణల కమిటీ



హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుద్ధభవన్‌లో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో చెరువుల ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తయితే చాలా సమస్యలకు పరిష్కారం చూపినట్లవుతుందని, ఈ ప్రక్రియను వీలైనంత వరకు త్వరగా పూర్తిచేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన నేరుగా ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలు అప్పగించారు. మొత్తంగా 57 ఫిర్యాదులు అందాయి.సంబంధిత శాఖల నుంచి సేకరించిన సమాచారంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తున్న సమయంలో ప్రజల అభ్యంతరాలను స్వీకరిస్తామని రంగనాథ్ తెలిపారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు ఉద్దేశించి లేక్ ఎన్యూమరేషన్ యాప్‌లో అభ్యంతరాలు చెప్పడానికి ప్రత్యేక కాలమ్ పెట్టాలని సూచించారు. చెరువుల్లో ఓ వైపు నుంచి మట్టిని నింపడంతో పాటు మురుగునీరు నిరంతరంగా వచ్చిచేరడంతో ఎఫ్‌టీఎల్ పరిధులు మారిపోతున్న నేపథ్యంలో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ వేగంగా జరగాల్సి ఉందని రంగనాథ్ చెప్పారు. గ్రామ, రెవెన్యూ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులతో పాటు ఎన్ఆర్ఎస్‌సీ శాటిలైట్ ఇమేజ్‌లతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతోందన్నారు. ఎక్కువగా ఎఫ్‌టీఎల్‌లపై ఫిర్యాదులు రావడంతో ప్రత్యేకంగా నిపుణుల కమిటీని కూడా వేసి ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఫిర్యాదుదారులకు వివరించారు. వీటితో పాటు పలుకాలనీలకు మధ్య రహదారులకు ఆటంకాలు కలిగించడం, పాత లే అవుట్ల హద్దులను పట్టించుకోకుండా కబ్జా చేయడం, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను ప్లాట్లుగా చేసి అమ్మేయడం వంటి ఫిర్యాదులందాయని హైడ్రా అధికారులు చెప్పారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం మెట్టుకానిగూడ, గాజుల రామారం గ్రామంలో సర్వే నంబర్ 161లో ఉన్న పార్క్ స్థలంతో పాటు ఆ పక్కనే ప్రభుత్వ స్థలాన్ని కూడా కబ్జా చేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు. కాప్రా చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణ అయ్యిందని, ఫెన్సింగ్‌ను తొలగించి కొంతమంది అక్కడ చెరువులోకి వచ్చి కబ్జా చేస్తున్నారని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దుండిగల్ మున్సిపాలిటీలోని మల్లంపేట హైరైజ్ పీవీఆర్ మెడోస్ వాళ్లు ఇతర కాలనీలకు వెళ్లే మార్గాలను మూసేశారని మల్లంపేట నివాసితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. పటాన్ చెరువులో తిమ్మక్క చెరువుకు నీరందించే పెద్దవాగును ఓ రియల్ ఎస్టేట్ సంస్థ కబ్జా చేసిందని, 30 మీటర్ల వెడల్పు వాగుకు తోడు ఇరువైపులా 9మీటర్ల చొప్పున బఫర్ ఉండాల్సిన విస్తీర్ణం కుంచించుకుపోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో గాం ఛలో సన్న బియ్యం ముమ్మాటికీ కేంద్రానివే

▭ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెగడపల్లి బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నంచర్ల గ్రామంలో గాం చలో కార్యక్రమంలో భాగంగా నంచర్ల గ్రామంలోని చౌకదారుల దుకాణం వద్ద బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యమ్ ఉచిత రేషన్ బియ్యం పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రములోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేస్తుందని దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చి అన్ని తామే ఇచ్చినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సారపాకలో ముఖ్యమంత్రి మరియు మంత్రులందరూ తిన్న సన్న బియ్యం బువ్వ మోడీ గారి ఇచ్చిన సన్న బియ్యమేనని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు మరియు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మరి సన్న బియ్యం దేశం అంతట ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారని దీనికి భారతదేశంలో విభిన్న సంస్కృతులు కలిగిన జీవన విధానం ఉందని ఒక్కొక్క రాష్ట్రంలో ఆ రాష్ట్ర ప్రజల ఆహారపు అలవాట్లు ఒక్కొక్క రకంగా ఉన్నందున ఆ రాష్ట్ర ప్రజల దైనందిన జీవనంలో ఏవి అవసరమో గుర్తించి ఆయా దినుసులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా గోధుమ పంటకు సంబంధించి ఆహారపు పదార్థాలు తింటారు కాబట్టి ఉత్తర భారత దేశంలో కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా గోధుమలు పంపిణీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో బియ్యం ఎక్కువగా తింటారు కాబట్టి బియ్యం పంపిణీ చేస్తుందని ఈ విషయాలు తెలియకుండ వాస్తవాలను పక్కదారి పట్టించడానికి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సాయిల్ల తిరుపతి, కోట మల్లేశం,జక్కుల హరీష్, తడగొండ అంజి, కూన సాగర్,చేపూరి సురేష్, ఎదులాపురం సతీష్, చింతపండు రమేష్, పెద్ది బీరయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** రైతు సేవా సహకార సంఘం చండూరు ఆధ్వర్యంలో కస్తాలలోని రైతు వేదిక వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షురాలు %డ% డి.సి.సి.బి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ యొక్క వడ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అలాగే రైతులు తమ వడ్లను దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం తెలిపిన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ మద్దతు ధర పొందగలన్నారు. రైతులు వడ్లను కేంద్రానికి తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు,బ్యాంక్ పాసు పుస్తకం,భూమి పాసుపుస్తకాలు తీసుకురావాలన్నారు. తేమ 17% లోపు ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు తమ ఆధార్ కార్డు కి ఫోన్ నెంబర్ తప్పకుండా లింక్ చేసుకొని ఉండాలని అదే వవిధంగా రైతులు తమ పంట నమోదు వరి అని ఉన్నదో లేదో అని తమ ఏఈవో దగ్గర సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమము లో మానిటరింగ్ ఆఫీసర్ జ్యోతిర్మయి, ఎంపీడీవో బండారు యాదగిరి,డీటీ నిర్మల, ఏవో చంద్రిక, ఏఈఓ భార్గవి సంఘ డైరెక్టర్లు కట్ల భిక్షం,మొగుదాల దశరథ,బనావత్ ఘాంసి రామ్ ,సంఘ సెక్రటరీ పాల్వాయి అమరేందర్ రెడ్డి, పి.పి.సి ఇంచార్జ్ భూతరాజు ఫణీంద్ర కుమార్, సిబ్బంది మరియు మాజీ ఎంపీటీసీ నాతాల వనజ విష్ణు వర్ధన్ ,మాజీ ఉప సర్పంచ్ ఉరుగుండ్ల వెంకన్న, పంగ రామకృష్ణ ,పందిరి రాధ ,మేకల సాగర్ రెడ్డి గారు రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటీయు ఆధ్వర్యంలో యంపిడి ఓ జయలక్ష్మి కి వినతి పత్రం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి, వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,యం పి డి ఓ జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 51 ని సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ లు కల్పించాలని తదితర అంశాలపై ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత సమ్మె చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు యాదయ్య, గణేష్, ప్రేమలత, మేడి శంకరయ్య, రేణుక, రాములు, జోగు యాదయ్య,వసంత తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి

▭ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

▭ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్



**భువనగిరి, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వేనెంబర్ 259 లోని 331 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు, భూమిలేని పేదలందరికీ సాగు భూమిని పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం ముత్తిరెడ్డిగూడెం సిపిఎం గ్రామ శాఖ సమావేశం శాఖ సభ్యురాలు కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పేదలు దళితులు, గిరిజనులు, వెనకబడ్డ తరగతులకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవాలంటే భూమి కీలకమని అన్నారు. భూమి ఉన్న ప్రతి కుటుంబం చాలా గౌరవంగా జీవిస్తున్నారని, ఆపద కాలంలో కూడా అన్ని విధాలా ఉపయోగపడుతుంది అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ సెంటు భూమిలేని పేదలు, దళితులు, గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమంది ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత కొంతకాలంగా ఫామ్ హౌజ్ ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో, పరిశ్రమల పేరుతో వందలాది ఎకరాల భూమిని కొంతమంది దక్కించుకుంటున్నారని అన్నారు. ఆనాడు సీలింగ్ చట్టం తెచ్చి ఒక్కొక్కరికి తాను తన కుటుంబం దున్నుకొని జీవించడానికి సరిపడ భూమి ఉండాలని చెప్తే ఈనాడు ఈ పాలకులు కొత్త కొత్త జీవోలతో మళ్లీ నయా భూస్వాములను సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సెంటు భూమిలేని పేదలు పెద్ద ఎత్తున ఉన్నారని వారందరికీ 259 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భూమిలేని పేదలకు ఎర్రజెండాలు పాతి పంపిణీ చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖా కార్యదర్శి కూకుట్ల కృష్ణ, శాఖ సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారం మల్లయ్య, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

- **తొలిరోజు 7018 జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి**
- **డీఈఓ రమేష్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల పేపర్లు మూల్యాంకనం సోమవారం ప్రారంభమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ చెప్పారు..లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 25 తరగతి గదుల్లో ఈ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 384 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 64 మంది చీఫ్ ఎగ్జామినర్లు,130 మంది స్పెషల్ అసిటెంట్లు, 50 మంది అదనంగా పరీక్ష పేపర్ల దిద్దుబాటు ప్రక్రియలో నిమగమయ్యారని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. వీరందరూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నాగర్ కర్నూల్ జిల్లాకు వచ్చిన సుమారు 1,3,4461 విద్యార్థుల పేపర్లు ఈనెల 15వ తేదీ నాటికి దిద్దాల్సివుంటుందని ఆయన తెలిపారు. డిఇఓ స్పాట్ కేంద్రాన్ని పరిశీలించి మూల్యాంకనం జరుగుతున్న పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించినట్లు డిఇఓ తెలిపారు. సోమవారం తొలిరోజు రెగ్యులర్



విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 913, హిందీ 1044, ఇంగ్లీష్ 634, లెక్కలు 1043, ఫిజికల్ సైన్స్ 1464, బయోసైన్స్ 843, సోషల్ 1077 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు డిఇఒ డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.తొలిరోజు మొత్తం 7018 పేపర్లు మూల్యాంకనం చేసినట్లు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడికి రోజుకు 40 పేపర్లను మాత్రమే దిద్దేందుకు వీలు ఉంటుందని తెలిపారు..అత్యంత పకడ్బందీగా జాగ్రత్తగా మూల్యాంకన కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఎసి రాజశేఖర్ రావు, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## హాసీఫ్ నహర్ కాలువ నీటిని ఆపాలంటూ డిప్యూటీ ఇంజనీర్‌కు రైతులు వినతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం గ్రామ రైతులు డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఆసిఫ్ నాహర్ కాలువ నీటిని తాత్కాలికంగా నిలిపివేయాలంటూ వినతి పత్రం అందజేశారు, రామన్నపేట మండలంలోని కక్కిరేణి పల్లివాడ, దుబ్బాక పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలకు ఈ కాల్వ ద్వారా వచ్చే నీరు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని వాపోయారు, పంట చేతికందే సమయంలో కాలువ నీటి విడుదల చేయడం ద్వారా పంట కోసుకోవడానికి ఇబ్బందిగా మారుతుందని, పొలాల్లో వరి కోత యంత్రాలు, జెసిబి లు ఇరుక్కుపోయి పంట చేతి అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరంలో కూడా ఇటువంటి ఇబ్బంది పడి చాలా పంటను నష్టపోయామని ఈ కాలువ ద్వారా వచ్చే నీటి ప్రవాహం కోతకు వచ్చిన పంట ను నాశనం చేస్తుందని రైతులు ఎన్నో అప్పులు చేసి పంట పండిస్తుంటే ఈ నీటి ద్వారా పంట నష్టపోయిన రైతులకు కన్నీటిని మిగిలిస్తుందని ఈ కాలువను తాత్కాలికంగా నీటి విడుదల ఆపివేయాలంటూ చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిప్యూటీ ఇంజనీర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కక్కిరేణి పల్లివాడ మునిపంపుల నుండి పాల్గొన్న రైతులు అయ్యేడపు నర్సిరెడ్డి,పిట్ట కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, వేముల సైదులు గుండాల మల్లేశం, ఎ. కృష్ణయ్య, నడిగోటి నరేష్ , భాష కర్ల నరేందర్ రెడ్డి, చిల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి పరీక్ష చికిత్స శిబిరం ఏర్పాటు

- **ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
- **పాల్గొన్న శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు**
- **ప్రజల ప్రయోజనార్థం మరిన్ని సేవలు: శ్రీను బాబు**



**క్రైమ్ మిర్రర్ , మహాదేవ్ పూర్ ప్రతినిధి :** మాజీ మంథని ఎమ్మెల్యే శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు 26వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి వారు కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని దుద్దిళ్ళ శ్రీనుబాబు, శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు గారు




మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి 26వ వర్ధంతి సందర్భంగా కాటారం మండలంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి సహకరించిన పుష్పగిరి ఆసుపత్రి యాజమాన్యనికి కృతజ్ఞతలు తెలిపారు. కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకోవాలని. చికిత్స అవసరం ఉన్న ప్రతి ఒకరికి ఉచితంగా వైద్య సేవలు అందించి కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు. మా కుటుంబంపై మీకున్న ప్రేమనురగలకు మేము ఎల్లప్పుడూ సేవకులుగా ఉంటామని భవిష్యత్తులో మరిన్ని పేద ప్రజలకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలను మీ ముందుకు తీసుకువస్తామని అలాగే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు స్వదినియోగం చేసుకోవాలి అన్నారు.

## అందరి భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్

- **కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** ఏఐసీసీ, తెలంగాణ కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " అభియాన్ కార్యక్రమాన్ని నియోజవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశానికి కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ అధ్యక్షరాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘుల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం నందు నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ వేదిక (షెడ్డు) ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, శ్రీ దాసాంజనేయ స్వామివారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేశ్వరరావు ని ఆలయ అర్చకులు వేదఆశీర్వచనలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య నవీన్ రావు, కురుమయ్య కొండలరావు, గొట్టుముక్కల వెంగళరావు, కురుమయ్య, నర్సింగ్ రావు, రామాలయం చైర్మన్ తులసి రావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



## అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసింది

- కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** అధికారంలో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిందని, కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ కాలనీకి సంబంధించి కాంగ్రెస్ నాయకులు పుట్టపాగ మధు, బాలరాజు, కురుమయ్య సహా 50 మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ నాయకుడు గిరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని గత పది సంవత్సరాల్లో ఎంతో ఆదర్శంగా తీర్చిదిద్దారని ఇందిరానగర్ కాలనీ ఒకప్పుడు ఎలా ఉండిందో ఇప్పుడు ఎలా ఉందో కళ్ళ ముందు కనిపిస్తుందని, దీనంతటికి కారణం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి ఉందన్నారు. రోడ్లు, డ్రైనేజ్, విద్యుత్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు నేడు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఆయన ఆధ్వర్యంలోనే కాలనీ ని అభివృద్ధి చేశారని, అంతేకాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆదుకున్నారని, నేడు జరుగుతున్న కాంగ్రెస్ పరిపాలన తీరు చూసి ప్రజలు విసుగెత్తిపోయారని అందుకే అభివృద్ధికి పట్టం కొట్టాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

## అట్టహాసంగా శ్రీసీతారామ చంద్ర పట్టాభిషేకం....ఘనంగా వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామంలోని రామాలయంలో సీతారామచంద్రులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతారామ పట్టాభిషేక మహోత్సవానికి హాజరైన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో పాటు కూకట్ ప ల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ మేరకు ప్రజలందరికి శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు నాగరాజు, మేకల రమేష్, మాధవరం శ్రీనివాసరావు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, శివాచౌదరి, సంజీవ రావు, కృష్ణవేణి, జ్యోతి పాల్గొన్నారు.



# చలో గిరిజన సంక్షేమ భవన్ కు పోనివ్వకుండా అడ్డుకున్న పోలీసులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్):** లంబాడి హక్కుల పోరాట సమితి మరో పోరాటానికి సిద్ధమయింది. 2019-21 సంవత్సరానికి గాను ట్రైకార్ లో ఉన్న 219 కోట్లను వెంటనే మంజూరు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని సోమవారం గిరిజన సంఘాలు చలో గిరిజన సంక్షేమ భవన్ పిలుపునిచ్చాయి. ఇందుకుగాను లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రావలసిన పెండింగ్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించి హడావిడి చేస్తుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం ట్రైకార్ సంస్థ ద్వారా 2019-21 సంవత్సరంల్లో గిరిజన యువతి యువకుల నుండి వేలాది దరఖాస్తులు స్వీకరించి అందులో నుండి 30 వేల



మందిని లబ్ధిదారులుగా గుర్తించిందని తెలిపారు. వారి ఖాతాల్లో జమ చేయడానికి 219 కోట్ల రూపాయల చెక్కును రెడీ చేసి ఆర్థిక శాఖకు పంపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే పెండింగ్ బిల్లులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సంతోషపడ్డారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ పేరుతో 30 వేల మంది గిరిజన యువతి యువకులను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

## సురవి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని ,విద్యార్థులకు పరీక్ష ప్యాడులు. స్లేట్స్. వాటర్ బాటిల్స్ పంపిణీ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండల వెంగలాపూర్ ప్రాథమిక పాఠశాలలో సురవి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బొంకంటి రవి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రైమరీ తరగతుల నుండే ఇంగ్లీష్ మరియు జనరల్ నాలెడ్జ్ మీద ప్రత్యేకమైన శ్రద్ధ ఉండే విధంగా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చొరవ చూపాలని కోరడం జరిగింది. ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివితే అనుకున్న గమ్యాన్ని చేరుకోగలుగుతారని అన్నారు. వెంగలాపూర్ మాజీ ఉపసర్పంచ్ ఎడమల మల్లారెడ్డి మాట్లాడుతూ, మా గ్రామం నుండి సురవి సొసైటీ ఏర్పాటు చేసి ఈ స్కూల్లో విద్యార్థులకు అవసరమైన ,పరీక్ష ప్యాడ్స్, స్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ విద్యార్థులందరికీ ఇవ్వడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కట్కూరి మల్లేష్ విద్యార్థులు అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయితి గంగారెడ్డి వెల్ఫేర్ సొసైటీ సభ్యులను అభినందిస్తూ ,మీ యొక్క సహకారం ఈ స్కూల్ అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పడు ఉండాలని కోరినారు .ఈ




కార్యక్రమంలో సురవి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బొంకంటి రవి, ఉపాధ్యక్షులు యెడమల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ కట్కూరి మల్లేష్, వెంగలపూర్ పంచాయతీ కార్యదర్శి విజయ్ ఉపాధ్యాయులు గంగారెడ్డి,రాజేంద్రప్రసాద్, మేడిపల్లి లక్ష్మారెడ్డి, రాగల్ల శంకరయ్య ,సదిరం రాజనర్సు, గాదం కొండయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కెపిహెచ్బి 7వ ఫేస్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించండి

**పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు**

**ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం అందించిన కాలనీవాసులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి 7వ ఫేస్ లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సోమవారం జిహెచ్ఎంసి కూకట్ పల్లి ప్రజావాణి కార్యక్రమం లో జోనల్ కమీషనర్ అపూర్వ చౌహన్ ఐఏఎస్, జాయింట్ కమీషనర్ శంకరయ్యకు 7వ ఫేస్ కాలనీ సమస్య లపైన విన్నతి



పత్రం అందించారు. ఈ ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లా డుతూ ప్రధాన సమస్యలైన వీధి దీపాలు, కుక్కలు బెడద, ఇల్లీగల్ ఫుట్ పాత్, ప్రైవేట్ వ్యక్తులు డబ్బాలు పెట్టి తీవ్రంగా ట్రాఫిక్ సమస్య లకు కారణం అవుతున్నారని కాలనీవాసులు తెలిపారు. రాత్రి వేళలో ప్రైవేట్ డబ్బాల వెనుక భాగంలో మద్యం సేవించడం, గజాయి తాగి మత్తులో మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, దీని వలన కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. హాస్టల్




నిర్వాకులు వారి సొంత పార్కింగ్ లేకపోవడం వలన రోడ్ల పైన వాహనాలు నిలపడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇట్టి విషయాలు అన్నిటి పైన జోనల్ కమీషనర్ కి, జాయింట్ కమీషనర్ కి వినతి పత్రం అందించామని అన్నారు. వారు ఇట్టి విషయంలపైన సానుకూలంగా స్పందించి ఒక వారం రోజులలో ఈ సమస్యలన్నింటికీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరునామా సత్యనారాయణ, వేణు గోపాల్ బాబు, చెన్నా రెడ్డి, శర్మ, జితేందర్, నరసింహులు, ఆదిలక్ష్మి, పద్మావతి, విజయలక్ష్మి, నరసింహ స్వామి, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని పాల్గొన్నారు.

# దురలవాట్లకు దూరంగా ఉంటే యువత భవిత ఉన్నతం

**- పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్**


**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి :** విద్యార్థులు, యువత చెడు అలవాట్ల కు దూరం గా ఉంటే ఆలోచన లో పరిణతి, జీవితం లో ఉన్నతి తథ్యం అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా.. తుర్క యాంజాల్ కు చెందిన కొందరు యువకులు రఘునందన్ కు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..యువత స్నేహితులు ప్రభావం వల్ల చెడు అలవాట్ల కు గురయ్యే అవకాశం లేకపోలేదని, యుక్త వయస్సు లో..యుక్తి తో ఆలోచించి చెడు స్నేహానికి దూరం గా ఉంటే పొగాకు, ధూమపానం వంటి దురలవాట్ల కు "గురి"కారని రఘునందన్ సూచించారు. ఇంటర్,డిగ్రీ చేస్తున్నప్పుడే ఉత్తమ స్నేహితుల తో చేసే చెలిమి వల్ల బహుత్తమ నడత తో కూడిన భవిత



యువత సొంతం అవుతుందని దిశా నిర్దేశం చేశారు. దారెడ్డి అభినవ్ రెడ్డి తదితరులు , పొగాకు నియంత్రణ కు రఘునందన్ చేస్తున్న విశేష కృషిని శ్లాఘించారు.

## దురలవాట్లకు దూరంగా ఉంటే యువత భవిత ఉన్నతం

**క్రైమ్ మిర్రర్, మహదేవ్ పూర్ ప్రతినిధి :** విద్యార్థులు, యువత చెడు అలవాట్ల కు దూరం గా ఉంటే ఆలోచన లో పరిణతి, జీవితం లో ఉన్నతి తథ్యం అని పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమవారం నాడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా.. తుర్క యాంజాల్ కు చెందిన కొందరు యువకులు రఘునందన్ కు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..యువత స్నేహితులు ప్రభావం వల్ల చెడు అలవాట్ల కు గురయ్యే అవకాశం లేకపోలేదని, యుక్త వయస్సు లో..యుక్తి తో ఆలోచించి చెడు స్నేహానికి దూరం గా ఉంటే పొగాకు, ధూమపానం వంటి దురలవాట్ల కు "గురి"కారని



రఘునందన్ సూచించారు. ఇంటర్,డిగ్రీ చేస్తున్నప్పుడే ఉత్తమ స్నేహితుల తో చేసే చెలిమి వల్ల బహుత్తమ నడత తో కూడిన భవిత యువత సొంతం అవుతుందని దిశా నిర్దేశం చేశారు. దారెడ్డి అభినవ్ రెడ్డి తదితరులు , పొగాకు నియంత్రణ కు రఘునందన్ చేస్తున్న విశేష కృషిని శ్లాఘించారు.

# సన్న బియ్యం పై బిజెపి దుష్ప్రచారం

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దీకొండ మహేందర్ మాట్లాడుతూ ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని తీసుకొచ్చి పేదలకు ఆకలి తీర్చాలని మంచి చేస్తుంటే ప్రజల్లో ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరు చూసి ఓర్వలేకనే కొంతమంది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తుందని ప్రచారం చేసుకుంటుంటే ప్రజలు నవ్వుతున్నారని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుండి కేంద్రప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుంది తిరిగి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం నిధులు ఇస్తున్న మాట నిజమే అయినప్పటికీ ఒక్క తెలంగాణ రాష్ట్రానికే ఇస్తుందా దేశంలో ఉన్న రాష్ట్రాలన్నిటికీ ఇస్తుందా అంటూ తెలంగాణాలో సన్నబియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంటే కేంద్రంలో ఉన్న మేమే ఇస్తున్నాం అని చెప్పుకుంటున్న బిజెపి నాయకులు వాళ్ళు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రశ్నించారు జాతీయ ఆహార భద్రత చట్టం రెండువేల పదముడు సంవత్సరంలో అప్పుడు కేంద్రంలో



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే చేసి దేశ వ్యాప్తంగా ఆహార భద్రత పథకాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందని గుర్తు చేస్తూ ఈ పదేళ్లలో దేశంలో ఉన్న పేదలకు బిజెపి ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు.

# ఎమ్మెల్సీ నెల్లికంటి కి శుభాకాంక్షలు తెలిపిన సంస్థాన్ సిపిఐ మండల నాయకులు

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 07(క్రైమ్ మిర్రర్):** శాసనమండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యం కి శాసనమండలి ఆవరణంలో సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి తో కలిసి యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల సిపిఐ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి సిపిఐ పార్టీకి చాలా రోజుల తర్వాత శాసనమండలిలో అవకాశం రావడం సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గోని గాలయ్య యాదవ్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాస్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, మండల కార్యవర్గ సభ్యులు



సుర్వి నరసింహ, రైతు సంఘం నాయకులు పల్లె మల్లారెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, ఏవైఎఫ్ నాయకులు కొండూరి వెంకటేష్, మారగొని నాగరాజు, శనిగల నరేష్, రావుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# ముచ్చర్ల - నస్తిపూర్ రోడ్డు మంజూరుకై రాజిరెడ్డి కి వినతి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 07:** హత్నూర మండలంలోని ముచ్చర్ల-నస్తిపూర్ గ్రామాలను కలిపే కిలోమీటరు దూరం రోడ్డు మంజూరు చేయించాలని ముచ్చర్ల గ్రామస్తులు సోమవారంనాడు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి కి తన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే రెండు గ్రామాల సత్సంబంధాలు బాగుండటంతో పాటు ప్రాచీన కాలం నుంచి వెలిసిన శ్రీ శీతలా దేవి, శ్రీ నల్లపోచమ్మ తల్లి, దేవాలయానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం కానున్నదని విన్నపంలో తెలిపారు. ఒకరైతు తన పొలానికి అనుకుని బండ్ల బాటను చెడగొట్టి దారికి అభ్యంతరం చెపుతున్నాడని ఆయనతో చెప్పుకున్నారు. ఈ విషయమై సమగ్రవిచారణ జరిపించి రోడ్డు మంజూరు కు కృషి చేస్తామని రాజిరెడ్డి హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. రాజిరెడ్డి ని కలిసిన వారిలో తుర్కల ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు, మాజీ సర్పంచ్ బి.అనితా యాదగిరి, గ్రామ పెద్దలు తాల్క శంకరయ్య, రామక్రిష్ణ, సుధాకర్, చాకలి రాజు, మీనంపల్లి సదానందం, సురేష్, మహేందర్, తుడం నర్సింలు, నరేందర్, వద్దే లక్ష్మణ్, శేఖర్, హన్మంతు, సయ్యద్ ఖదీర్, తదితరులు ఉన్నారు.

# గంట టైం కూడ ఇవ్వకుండా దళితుల ఇండ్లు కూల్చారు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 07:** చందూరు గ్రామంలో దళితుల ఇండ్లు కూల్చిన ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల పై చర్యలు తీసుకోవాలని చిలప్ చెడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు టి. శేషాద్రి నర్సాపూర్ ఆర్డీవో కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శేషాద్రి ఒక ప్రకటన విడుదల చేశారు. గత 20 ఏండ్ల క్రితమే ఆ భూములను పేదలకు ప్రభుత్వం పంచిందని అట్టి భూముల్లో దళితులు ఇండ్లు కట్టుకుంటే వారి ఇండ్లు రెవెన్యూశాఖ అధికారులు కూల్చడం సరి కాదని ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. కనీసం ఒక గంట కూడ సమయం ఇవ్వకుండా పదుల సంఖ్యలో ఇండ్లు కూల్చడం సరికాదని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్న అందరికి పట్టాలు ఇచ్చి వారికి పర్మిషన్ ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఇట్టి విషయంలో భవిష్యత్తు లో ప్రజల నుండి ఎదురయ్యే వ్యతిరేకతను ప్రభుత్వ అధికారులు రుచి చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. అధికారులు స్పందించక పోతే త్వరలో దళితుల ఇండ్లు కాపాడుకోవడానికి తాము కార్యాచరణ రూపొందిస్తామని శేషాద్రి తెలిపారు.






## సీనియర్ తెలంగాణ ఉద్యమ కారుడు గులాం జాఫర్ కి నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ కౌన్సిలర్ గులాం జాఫర్ ఈరోజు ఉదయం 10 గంటల కు తుది శ్వాస విడిచారు. ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో చాలా క్రియాశీలకంగా పనిచేశారు.ఆయన మరణం తెలంగాణ ఉద్యమ కారులకు తీరని లోటు అన్నారు.తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.వి. కృష్ణారావు, ఉమ్మడి జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, నాయకులు గుంతేటి వీరభద్రమ్, , పెళ్ళూరి విజయ్ కుమార్ , ఎస్.డి. బురాన్, ఆసిఫ్,బాలిన భాస్కరరెడ్డి,మల్లెల లక్ష్మీపతి లు జాఫర్ భౌతిక దేహానికి ఘన నివాళులు అర్పించినారు.

## జర్నలిస్టు రంజాన్ కుటుంబానికి చేయూత ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల కు చెందిన జర్నలిస్ట్ షేక్ రంజాన్ ఇటీవల మృతి చెందడంతో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భార్య నసిమా కు ఆర్థిక సహాయం 15,000/- రూపాయలు అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఖమ్మం 3 టౌన్ సిఐ దోమల రమేష్ సామినేని సత్యం మేడ్చెర్ల సంపత్ శ్రీధర్ చౌదరి అందించారు. వారికి రంజాన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని కొత్త తండ కు చెందిన గుగులోతు మణికుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జేన్నారెడ్డి వివేక్ రెడ్డి సోమవారం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎం రిలీఫ్ బాధితులకు ఆసరాగా ఉపయోగపడు తుందని అన్నారు.ఈనాటి గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీను,యాస సోమిరెడ్డి,మస్కపురం వెంకన్న,మొల్గూరి వెంకన్న,కాసోజు ఉపేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను జాప్యం లేకుండా అమలు చేయాలి.

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





**క్రైమ్ మిర్రర్, ఉమ్మడి నల్గొండ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు,దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. దేవరకొండ డివిజన్ లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు,పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇంచార్జి డీఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈరోజు ప్రజావాణి లో 92 మంది దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను సమర్పించారు.

# మే 12 న నాగార్జున సాగర్ బుద్ధ వనం వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**



**క్రైమ్ మిర్రర్, ఉమ్మడి నల్గొండ బ్యూరో :** బుద్ధపూర్ణిమ సందర్భంగా మే 12న నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుధవనాన్ని సందర్శించడానికి మిస్ వరల్డ్ పోటీదారులు వస్తున్న సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిస్ వరల్డ్ పోటీ దారుల రాక ఏర్పాట్ల విషయమై సోమవారం సాయంత్రం ఆమె తన ఛాంబర్ లో పర్యాటక ,రెవెన్యూ, పోలీస్, తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసియా దేశాలకు చెందిన 30 మంది ప్రపంచ సుందరి ఫోటిదారులు బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ద వనానికి రానున్నారని, ఇందులో భాగంగా ఆరోజు సాయంత్రం 4:30 నుండి 7:30 వరకు విజయ విహార్, బుద్ధ వనం లలో వారు గడిపే అవకాశం ఉందని తెలిపారు. ముందుగా వీరు హైదరాబాద్ నుండి వచ్చే దారిలో చింతపల్లి వద్ద కాసేపు విశ్రాంతి తీసుకుని బుద్ధవనానికి బయలుదేరుతారని, అనంతరం బుద్ధ వనంలో జాతక వనం పరిశీలిస్తారని, అనంతరం బుద్ధుని ధ్యాన మందిరంలో ధ్యానంలో పాల్గొంటారని, అందువల్ల వారికి ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం తీసుకోవాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ అధికారులకు అలాగే బందోబస్తు పై పోలీసులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. పాసులు ఉన్న వారిని తప్ప ఇతరులు ఎవరిని బుద్ధ వనంలోకి అనుమతించకూడదని చెప్పారు. విజయ్ విహార్ లో వారు విశ్రాంతి తీసుకునేందుకు రూములు సిద్ధం చేయాలని, ఒకవేళ నాగార్జునసాగర్ డ్యామును చూసేందుకు వచ్చినట్లయితే అక్కడ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది తాగునీరు, దారి పొడవున పారిశుధ్యం నిర్వహించాలన్నారు. ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనేవారు తిరిగే అన్ని ప్రదేశాలను ముందే తిరిగి పరిశీలించాలని, సిసి టీవీలు ఏర్పాటు చేయాలని, మెడికల్ టీం, ఫైర్ టీములు ఏర్పాటు చేయాలని, ఆహారం, తాగు నీరు తో పాటు, అన్ని విషయాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒక్కో ప్రదేశం వద్ద ఒక సీఐ స్థాయి అధికారిని ఇన్చార్జి గా నియమించాలని పోలీసు అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, బుద్ధవనం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ సూధన్ రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్, మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారుల తోపాటు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

**-పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**




**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా : గుండాల మండల కేంద్రంలో పిఏసిసి దాన్యం కొలుకోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనంతరం తురకల షాపురం గ్రామంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తురకల షాపురం గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు మహనీయుల గురించి రాజ్యాంగం గురించి వివరించి వాటి విలువలను తెలియజేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలు పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అనగదొక్కాలని చూస్తుందని అన్నారు. అమిత్ షా అంబేద్కర్ పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామాల మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందని అన్నారు. తుర్కల శాపురం గ్రామాన్ని దత్తత తీసుకొని ఈ గ్రామానికి ప్రత్యేక నిధులు ఇస్తానని అన్నారు. యువకులకోసం యువ వికాసం కోసం పథకం ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కల్పిస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.దగత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి, మజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, లింగాల బిక్షం, మాజీ ఎంపీపీ రావుల హరిత దేవి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, చిందం ప్రకాష్, ఆకుల ఆంజనేయులు, జోగు రమేష్ పొడిచెట్టి వెంకన్న చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

---

# బి ఆర్ ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ నాయకత్వంలో ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందచేత






**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్, హైదరాబాద్: బి ఆర్ ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన రాజేంద్రనగర్ సర్కిల్ లోని ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రంలో కాటేదాన్ స్వప్న టాకీస్ దగ్గర నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి గురించి ప్రస్తావించారు. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి, అసాంఘిక శక్తులకు నిలయం అయినది తాగుబోతులకు ఆచరణ స్థలం అయ్యింది. కోట్ల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో నిర్మించిన ఈ బ్రిడ్జి పాదాచారుల కోసం సద్వినియోగంగా మారకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని ఎమ్మెల్యే, కార్పొరేటర్ లేదా ఉన్నత అధికారుల అవగాహన లేకుండా నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రజల జీవితంలో వివిధ సమస్యలను తలెత్తించింది. అదేవిధంగా ఈ ప్రాంతంలో అవినీతి కారణంగా, కొంతమంది ప్రాణాలు కోల్పోయారు, మరికొందరు వైకల్యం పాలయ్యారు. ప్రజలు సూచించిన విధంగా, గమనార్హంగా, పాదాచారులకు ఉపయో గకరంగా ఉండేలా, ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఇతర ప్రాంతాలలో, ముఖ్యంగా మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు, మార్కండేయ నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో నిర్మించబడితే, విద్యార్థులు మరియు పాదాచారులకు సహాయపడే విధంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమంలో నోముల రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, మై సి రెడ్డి, అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎల్.రాజు, అరుణ్, శ్రీను, సురేష్ ముదిరాజ్, వెంకటరమణ, భగవాన్ దాస్, బాలరాజ్ యాదవ్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, క్రాంతి రాజ్ కుమార్, సునీల్ రాయుడు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సామెల్

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** నూతనకల్ మండల పరిధిలో బక్కాహేమ్లా తండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కు సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉండటానికి గూడు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని,అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో ఏ ఒక్కరికి ఇల్లు మంజూరు చేయలేదని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు.ఈనాటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి,తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,నాయకులు గుగులోతు కృష్ణ, కల్లెం కృష్ణా రెడ్డి,పన్నాల మల్లారెడ్డి, తొనుకునూరి సైదులు, దామోదర్ నాయక్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోకటి రేఖకు చెక్కు అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్ : (క్రైమ్ మిర్రర్) :** మణికొండ మున్సిపాలిటీ మణికొండ శివాజినగర్ కాలనీకి చెందిన తోకటి రేఖ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రి చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఆస్పత్రి ఖర్చులు భరించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసిన రేఖకు సీఎం ఆర్ఎస్ఎస్ చెక్కు మంజూరయ్యింది. ఈ సహాయం ద్వారా బాధితురాలు తదుపరి చికిత్స కోసం ఆర్థికంగా సహాయం పొందగలుగుతారని ఆశిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ రామకృష్ణారెడ్డి, యాలాల లావణ్య నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి, నాయకులు శ్రీరాములు, శివగంగా, గంగాధర్, విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

